జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 10 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 4

## యాదాద్రి ఆలయం ఈవో భవాని శంకర్ ను సన్మానించిన ఎమ్మెల్యే జారే



**సత్తుపల్లి ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి )** యాదాద్రి ఆలయం ఈవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న జమలాపురం భవాని శంకర్ ను అశ్వరావు పేట శాసనసభ్యుడు జారే ఆది నారాయణ ఆయనను గురువారం ఘనంగా సన్మానించారు. రామానగరం గ్రామానికి చెందిన భవాని శంకర్ ను దమ్మ పేట మండల పరిధిలోని నాచారం, రామా నగరం,గ్రామ ప్రజలు ఎమ్మెల్యే జారే ఆదినా రాయణ ఆధ్వర్యంలో

మిగతా 2 లో...



# ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య లక్ష్యం

- 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలురు, బాలికలకు సైకిళ్ల పంపిణీ
- బోనకల్ మండలంలోని 11 పాఠ శాలల్లో 777 మంది విద్యార్థులకు లబ్ధి
- 100 యంగ్ ఇండియా ఇంటిగ్రే టెడ్ పాఠశాలల నిర్మాణం – ప్రతి ఒక్కటి రూ.200 కోట్లతో
- 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభం అల్పాహారం, రవాణా, యూనిఫామ్ సదుపాయాలు
- జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశా లల్లో 20 లక్షల విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభం
- బోనకల్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**బోనకల్ :ఏప్రిల్ 09ప్రజాజ్యోతి ప్రతినిధి:** ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణా ళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం బోనకల్ మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రభుత్వ పాఠ శాల విద్యార్థినులకు డిప్యూటీ సీఎం

మిగతా 2 లో...

## ముదిగొండలో డిప్యూటీ సీఎం పర్యటన

- మొక్కతో స్వాగతం పలికిన తహసీల్దార్



**ముదిగొండ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక అధికారులు మరియు ప్రజాప్రతిని ధులు ఘనస్వాగతం పలికారు.పర్యావరణ హితంగా మర్యాదపూర్వక స్వాగ తండిప్యూటీ సీఎం పర్యటనలో భాగంగా ముదిగొండ మండల తహసీల్దార్ రవి ఉప ముఖ్యమంత్రికి ఒక వినూత్న రీతిలో స్వాగతం పలికారు. సాధార ణంగా ఇచ్చే పుష్పగుచ్ఛాలకు (బొకేలకు) భిన్నంగా, పర్యావరణ స్పృహను చాటుతూ ఆయనకు ఒక పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. తహసీల్దార్ రవి చేసిన ఈ వినూత్న ప్రయత్నాన్ని భట్టి విక్ర మార్క అభినందించారు.ఈ పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం మండలం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వంలోనే ప్రజలకు న్యాయం



- చివరి వరకు ప్రతి ధాన్యం గింజను కొను గోలు చేస్తాం
- ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ, పుర

### చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వెల్లడి

**కల్లూరు, ఏప్రిల్ 09 : ప్రజా జ్యోతి** మండల కేంద్రము పుల్లయ్య బంజరు, విశ్వ బ్రాహ్మణ కాలనీ, చెన్నూరు పెద్ద కోరుకొండి గ్రామాలలో గురువారం సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహాయ సకారంతో ధాన్యం కొను గోలు కేంద్రాలను ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ మున్సిపాలిటీ

మిగతా 2 లో...

## ఇన్నోవేటివ్ ప్రాజెక్టులతో మిస్టు ఈసీఈ విద్యార్థుల ఎక్స్ పో

**సత్తుపల్లి, ఏప్రియల్ 9 (ప్రజాజ్యోతి )** స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురు వారం బీటెక్ ఫైనల్ ఇయర్ ఈ.సీ.ఈ విభాగం నకు చెందిన విద్యార్థులు వివిధ రకాల ఇన్నోవేటివ్ ప్రాజె క్టులతో ఎక్స్ పో ఏర్పాటు చేసినారు. ఈ ప్రాజెక్టు ఎక్స్ పో కళాశాల సెక్ర టరీ అండ్ కరెస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ఎక్స్పోలో మానవాళికి ఉపయోగ



పడే 10 వినూత్న ప్రాజెక్టులను విద్యా ర్థులు ప్రదర్శించారు.వాటిలో ముఖ్యం గా రెస్ప్రెపై , సి.ఎన్.ఎన్ ఉప యోగించి క్రాఫ్ డిసీస్ డిటెక్షన్ సిస్టం ప్రాజెక్టు ద్వారా రైతులకు

మిగతా 2 లో...

## ఇన్నోవేటివ్ ప్రాజెక్టులతో మిస్టు ఈసీఈ విద్యార్థుల ఎక్స్ పో



(మొదటి పేజీ తరువాయి...)

పంటలలో వచ్చే వ్యాధులను గుర్తించే విధానాన్ని ప్రదర్శించి వివరించారు. అలాగే ఐ.ఓ.టి ఆధారిత స్మార్ట్ మెడిసిన్ డిస్పెన్సర్ ద్వారా రోగులకు ప్రతిరోజు సమయానికి మందులు అందే విధంగా రూపొందించిన ప్రాజెక్టు ఎక్స్ పో ప్రదర్శించారు.అదేవిధంగా మరో ప్రాజెక్ట్ ఎంబడేడ్ సిస్టం ఆధారిత బోర్వెల్ రిస్క్యూ సిస్టం విత్ లైవ్ కెమెరాను రూపొందించి బోర్వెల్ లో పడిన వారిని గుర్తించి రక్షించే సాంకేతికతను వివరించారు. ఈ ప్రాజెక్టులను వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తిలకించి ఈ ప్రాజెక్టు ఎక్స్ పోలను సృజనాత్మకతతో రూపొందించిన ఈసీఈ విద్యార్థులను ప్రశంసించారు. ఇలాంటి సృజనాత్మకతతో రూపొందించిన ప్రాజెక్టులు విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిస్తాయని,ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ , వైస్. ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఉదయ్ కిరణ్ భార్గవ్ , ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, ఈ.సీ.ఈ విభాగం నాకు చెందిన సీనియర్ ఆధ్యాపకులు బి. రవికుమార్,ఎస్కే. ఫైజుద్దీన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు బోధ నేతర సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయం ఈవో భవాని శంకర్ ను సన్మానించిన ఎమ్మెల్యే జారే

(మొదటి పేజీ తరువాయి...)

ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి,చిన్ననాటి స్నేహితులు, ప్రజలతో సంబంధాలు కలిగిన భవాని శంకర్ ఐఏఎస్ తెలంగాణ తిరుపతిగా పిలువబడే యాదాద్రి ఆలయానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహించడం అభినందనీయమని, గ్రామ ప్రజలందరికీ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామనగరం ఉప సర్పంచ్ తాళీ విజయ్ కుమార్ ,మోటపోతుల నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఉపేందర్ రావ్, కామా శ్యామ్ సన్, గ్రామస్తులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘనంగా



## పదవి విరమణ శుభాకాంక్షలు

**మధిర ప్రజా జ్యోతి** స్థానిక సుందరయ్య నగర్ టీచర్స్ కాలనీ నందు నివాసముంటు ఇటీవల మాటూరు ఉన్నత పాఠశాల నుండి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పదవి విరమణ గావించిన షేక్ ఇబ్రహీం ని టీచర్స్ కాలనీవాసులు వారి స్వగృహం నందు దుశ్యాలువతో, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఇబ్రహీం వృత్తి పట్ల అంకిత భావంతో, నిబద్ధతతో పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయునిగా పేరు సంపాదించారని కొనియాడారు. నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ ఎంతో కష్టపడి ఉన్నత స్థానానికి చేరుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ కాలనీ అధ్యక్షులు దేవరకొండ లక్ష్మి బాబు ఉపాధ్యక్షులు యరమల వెంకటేశ్వర్ రెడ్డి , గౌరవ సలహాదారులు తలుపుల సాంబయ్య , చీకటి నాగేశ్వరావు కమిటీ సభ్యులు బండారు నాగరాజు దుద్దుకూరు లింగయ్య మహమ్మద్ రఫీ బైర్ల చెన్నయ్య గారు, కూరపాటి రమేష్ కాలనీ పెద్దలు పోతురాజు కృష్ణయ్య , షేక్ నాగుల్ మీరా (రిటైర్డ్ ఎ ఇ)తోట నరసింహారావు తలపరెడ్డి

# ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య లక్ష్యం





(మొదటి పేజీ తరువాయి...)

సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మొదట ఈ సైకిళ్ల పంపిణీని బాలికలకే పరిమితం చేయాలని భావించామని, తర్వాత 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు బాలురకూ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు.బోనకల్ మండలంలోని 11 పాఠశాలల్లో మొత్తం 777 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని అన్నారు.విద్యార్థులు బాగా చదివితే సమాజానికి ఉపయోగపడతారని,తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని సూచించారు.మానవ వనరుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, పేదరికం కారణంగా ఎవరూ విద్యలో వెనుకబడకూడదని, ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ మాధ్యమంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.విద్యాశాఖ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉండడంతో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్ అవసరాలకు తగిన నైపుణ్యాలు సంపాదించుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. గత ప్రభుత్వాలు విద్యపై దృష్టి పెట్టకుండా ప్రజలను దోచుకున్నాయని విమర్శించారు. సర్వే ప్రకారం అభివృద్ధి సాధ్యమయ్యేది విద్య ద్వారానేనని స్పష్టం అయిందన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు 20నుంచి 25 ఎకరాలలో ఒక్కోటి రూ.200 కోట్ల వ్యయంతో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు.ఈ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నివాసాలు, మైదానాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, హాస్టళ్లు తదితర అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు.రాబోయే విద్యా సంవత్సరంలో 119 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించనున్నామని తెలిపారు.ఈ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణా సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు టై, షూస్, బెల్ట్, యూనిఫామ్ అందజేస్తామని తెలిపారు. వారానికి 3 రోజులు పాలు, 3 రోజులు రాగి జావ అందిస్తామని, నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 20 లక్షల విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకాన్ని ప్రారంభించనున్నామని, ఇందుకు అవసరమైన నిధులు బడ్జెట్ లో కేటాయించామని తెలిపారు. జూన్ 2 నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుందని అన్నారు.విద్య ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చని, అక్షరం గొప్ప ఆయుధమని అన్నారు.సమానత్వ సమాజ నిర్మాణానికి విద్య కీలకమని, అన్ని వర్గాల పిల్లలు ఒకే చోట చదివితే ఐక్యత పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం చేతుల మీదుగా మొత్తం 777 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సౌకర్యాలు అందిస్తోందని పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటం ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు సైకిళ్లు అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులు బాగా చదివి గ్రామం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలోనే ప్రజలకు న్యాయం

(మొదటి పేజీ తరువాయి...)

చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ లు ప్రారంభించారు. అనంతరం కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు రైతు బంధు సన్నాలకు బోనస్, ప్రతి ఒక్క కౌలు రైతుకు ప్రోత్సాహం అందించిన ఏకైక ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం అని రైతుల శ్రేయస్సు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో రైతే రాజుగా లక్ష్యసాధనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా రైతులకు విద్యుత్ భూమి పన్ను లేకుండా, రైతు పొలానికి పెట్టుబడి కింద ఉచితంగా రైతు భరోసా, పండించిన ధాన్యానికి బోనస్ రూపంలో క్వింటాకు రూ,500 రూపాయలను అందించి రైతుల కష్టానికి ప్రతిఫలంగా రైతే రాజుగా తీర్చిదిద్దిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ కల్లూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలోని అన్ని సొసైటీలకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ యొక్క ఆలోచనల మేరకు రైతులకు అందుబాటులో గన్ని బ్యాగులు ట్రాన్స్పోర్ట్ సౌకర్యము వర్షాలు ఏర్పడితే గింజ తడవకుండా పట్టాలను ముందస్తుగానే స్టాక్ పెట్టి రైతులకు సొసైటీల ద్వారా అందించిన ఏకైక ఎమ్మెల్యే మన సత్తుపల్లి శాసనసభ్యురాలు అని నిరంతరం ప్రజల శ్రేయస్సు తన శ్రేయస్సుగా భావించిన ఏకైక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అని అన్నారు. అంతే కాకుండా చివరి వరకు ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు చేస్తామని తెలిపారు అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు, కల్లూరు ఆర్ ఐ సుజాత , కౌన్సిలర్లు బీరవల్లి మాధవ్ , జిల్లెల్ల స్వాతి భాస్కర్ రెడ్డి, కిష్టంశెట్టి లక్ష్మీ కొండల్ , చెన్నూరు గ్రామపంచాయతీ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు ,మాజీ సర్పంచ్ సిరసాని జమలయ్య,ఉప సర్పంచ్ నలజాల కిషోర్ ,మంగపతి పసుమర్తి మోహన్రావు, రావూరి వెంకటేశ్వరరావు, శ్రీరామ్ యాదవ్, డిసిసిబి సూపర్వైజర్ ప్రవీణ్ ,సొసైటి సీఈవో మేరుగు వెంకటేశ్వర్లు,ఏ ఈ ఓ వెంకటలీల, మాధల వెంకటేశ్వరరావు శీలం రామిరెడ్డి, పోట్రు ప్రసాద్ చౌదరి, సంగెపు శివ , బీరవల్లి రాము ,గంతోటి వెంకటేశ్వర్లు , కోట శ్రీను, కోమటి రాంబాబు, దేవవరపు సత్యనారాయణ, దేవభక్తిని కృష్ణకుమారి, మల్లికార్జున రావు, వేము నాగమణి , గొర్రెపాటి వేణు దేవకర్ణ ,ఇరుకు వెంకటి లైట్ల శ్రీనివాస్ ,బి బేబీ, బి శ్రీదేవి, డి రాజేశ్వరి, వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ఎర్రుపాలెంలో 648 విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ
- ఖమ్మం విద్యాశాఖ ఎఫ్.ఆర్.ఎస్. హాజరులో రాష్ట్రంలో అగ్ర స్థానం
- ఎర్రుపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం., గురువారం ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని టి.జి.ఎస్. డబ్ల్యు. రెసిడెన్షియల్ స్కూల్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థులు విద్యా సంస్థలకు చేరుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో కొంతమంది స్నేహితులు, అమ్మ ఫౌండేషన్ సహకారంతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇది విద్యార్థులను చదువుకు ప్రోత్సహించేందుకు ఇచ్చే చిన్న బహుమతిగా అన్నారు.విద్య ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం తెలంగాణ ప్రభుత్వానికి ఉందన్నారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట చదివే విధంగా డిజిటల్ విద్య, ఇంగ్లీష్ మీడియం, క్రీడా మైదానాలు, ల్యాబ్, లైబ్రరీ వంటి సదుపాయాలతో ఈ పాఠశాలలు రూపొందుతున్నాయని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలల పనులు ప్రారంభమైనట్లు, మధిర నియోజక వర్గంలోని బోనకల్ మండలం సిరిపురం గ్రామంలో పాఠశాల వేగంగా నిర్మాణంలో ఉందని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వ విద్యాసంస్థల్లో సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు జూన్ 2 నుండి అన్ని పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభించనున్నట్లు, వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి జావ అందించనున్నట్లు తెలిపారు. ఇకపై ఒక్క విద్యార్థి కూడా ఆకలితో ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పాఠశాలల్లో ఉచిత రవాణా, అల్పాహారం, భోజనం, యూనిఫాం, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు.గ్రామాల్లో ఉన్న రైతులు తమ పిల్లల చదువుల కోసం ఖర్చు చేస్తున్న డబ్బు ఇకపై ఆదా అవుతుందని చెప్పారు.ప్రజాపాలన తర్వాత డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి తల్లిదండ్రులకు గర్వకారణం కావాలని సూచించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 8వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న బాలురు, బాలికలకు అమ్మ ఫౌండేషన్ ద్వారా మొత్తం 648 సైకిళ్లను డిప్యూటీ సీఎం చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు భారీగా వ్యయం చేస్తోందన్నారు. ఖమ్మం జిల్లాలో 5 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మించనున్నట్లు, అదే విధంగా ప్రతి నియోజక వర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. అలాగే ఖమ్మం జిల్లా విద్యాశాఖ ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరులో విద్యార్థులు, సిబ్బంది పరంగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా డిప్యూటీ సీఎం మార్గదర్శకత్వంలో ఖమ్మం విద్యాశాఖ మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పోటు రంగారావుపై దేశద్రోహ కేసు సిగ్గు సేటు

- గుమ్మడి సందీప్



**కారేపల్లి, ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి:** సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగా రావును ఈనెల 22 నాడు విచారణకు రమ్మనడం సిగ్గుచేటు అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సింగరేణి మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ అన్నారు. గురువారం సింగరేణి మండల పరిది లోని పోలంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకులను లేకుండా చేయడమే కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని కేంద్ర ప్రభుత్వ ఈ తప్పుడు విధానాలను వ్యతిరేకించాలి CPI(ML) ప్రజాపంధా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పై దేశద్రోహ కేసు (NIA) విచారణకు రమ్మని పిలవడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం తన రహస్య ఏజెండాను అమలు చేస్తుందని దేశంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినటువంటి వాళ్ళని జైల్లో పెట్టడం ఎందుకు ఈ దేశంలో ప్రశ్నించే గొంతుకులను లేకుండా చేయటం అందుకు బిజెపి ప్రభుత్వం తన జేబు సంస్థలైనటువంటి ఎన్ఐఏ లాంటి సంస్థలను ఉపయోగించుకుంటుందని అయన అన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యవర్గ సభ్యుడు గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ.ఇది ప్రజాస్వామిక దేశమేన అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. గతంలో కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన అనేక మంది, మేధావులను ప్రజా నాయకులను విప్లవకారులను జర్నలిస్టులను, హత్యలను చేయించడం జైళ్లల్లో పెట్టడం బిజెపి ప్రభుత్వానికి రివాజుగా మారిందన్నారు. ఈ పద్ధతిని మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని వెంటనే రంగారావు మీద మోపిన కేసుల కొరకు విచారణకు రమ్మనే తప్పుడు నోటీసులను ఉపసంహరించుకోవాలని వారుడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సింగరేణి మండల నాయకులు, రావుల నాగేశ్వరావు, పుల్లకాని సత్తిరెడ్డి,ధరావత్ సక్రు నాయక్, భూక్య నాగరాజు, గుగులోతు లచ్చు, రాము తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్ వితరణ



**కారేపల్లి,ఏప్రిల్ 09, ప్రజా జ్యోతి:** గ్రామపంచాయతీ ప్రజల అవసరార్థం,తమ తండ్రి జక్కుల కొమరయ్య జ్ఞాపకార్థం మృతి చెందిన వారి కోసం డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ను తమ కుమారులు గ్రామపంచాయతీకి వితరణగా అందజేశారు. సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన జక్కుల కొమరయ్య(80) ఇటీవల మృతిచెందగా గురువారం ఆయన దశదినకర్మలు కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారి కుటుంబ సభ్యులు జక్కుల చేరాలు,కుమార్, కొండలు, బాలరాజులు తండ్రి జ్ఞాపకార్థంగా గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి బాడీ ఫ్రీజర్ను వితరణ చేశారు.ఈ సందర్భంగా వారి కుమారులు మాట్లాడుతూ.. పల్లె ప్రాంతాలలో ఎవరైనా వ్యక్తి చనిపోతే ఫ్రీజర్ బాక్స్ అందుబాటులో లేక సుదూర ప్రాంతాలలో ఉన్న వారి బంధువులు కడసారి చూపుకు నోచుకోకుండానే అంత్యక్రియలు జరుగుతున్నాయన్నారు.అలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలనే ఉద్దేశంతో తన సొంత గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ ను వితరణగా అందజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, హనుమకొండ రమేష్, స్థానిక సర్పంచ్ పూసం ఎల్లయ్య,ఉప సర్పంచ్ కందుల శ్రీనివాసరావు,సెక్రటరీ కె.అనూష, దేగల ఉపేందర్ లు జక్కుల కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## గ్రామఅభివృద్దే నా లక్ష్యం

- సర్పంచ్ వాంక్ దోత్ హనుమంతరావు.



**కారేపల్లి, ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని బజ్య తండా గ్రామ పంచాయతీ పరిధిలో R&B రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు నూతనంగా మంజూరు అయినా సీసీ రోడ్డు శంకుస్థాపన పనులను గురువారం సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలుపుతన్నాను , గ్రామ అభివృదే లక్ష్యంగా పని చేస్తానని, గ్రామ అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని, ఇలానే అందరు అభివృద్ధికి సహకరించాలని పిలుపునిస్తూ, ఏళ్ల వేళలా మీకు అందుబాటులో ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిస్తానని మీ ఆశీర్వాదాలతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బి.మోహనరావు , పంచాయతీ సెక్రటరీ ధారావత్ జ్యోతి , పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు అజ్మీర హేమ్లా నాయక్, అజ్మీర రవి, అజ్మీర నారాయణ,అజ్మీర సురేష్, అజ్మీర రాజేష్,అజ్మీర కిషోర్, హట్కర్ రాంబాబు, బానోత్ చందర్, అజ్మీర చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల కొట్టం నిర్మాణం పూర్తి

- లబ్ధిదారుడికి ₹61,000 చెక్కు పంపిణీ

**ముదిగొండ ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి )**కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పథకంలో భాగంగా మంజూరైన పశువుల కొట్టం నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కు ప్రభుత్వం నుండి మంజూరైన రూ 61,000 ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు.గ్రామంలో పశువుల కొట్టం నిర్మాణం శాస్త్రీయంగా, నిబంధనల ప్రకారం పూర్తి కావడంతో సంబంధిత నిధుల చెక్కును గ్రామ సర్పంచ్ కట్టకూరి ఉపేందర్ చేతుల మీదుగా లబ్ధిదారుడికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ పార్వతి,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,వార్డు సభ్యులు, పఠాన్ దస్తగిరి,మల్లారపు నాగమణి ఉన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కట్టకూరి ఉపేందర్ మాట్లాడుతూ.పశుపోషణ చేసే రైతులకు ఆర్థికంగా ఆసరా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు. పశువుల కొట్టాల నిర్మాణం ద్వారా పశువులకు మెరుగైన వసతి దొరకడమే కాకుండా, రైతులపై ఆర్థిక భారం తగ్గుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తెలిపారు.



## కాకరవాయిలో భూ సర్వేకు శ్రీకారం

- **మంత్రి పొంగులేటి చొరవకు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు.**





**తిరుమలాయపాలెం ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో భూసంబంధిత సమస్యల పరిష్కారానికి కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. గ్రామంలో ఉన్న వ్యవసాయ భూముల వివాదాలు, ఆర్ఎస్ఆర్ రికార్డులు ఫీల్డ్ స్థాయిలో ఉన్న విస్తీర్ణాల మధ్య తేడాలను సరిచేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాకరవాయి గ్రామ కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, గుండాల లింగయ్య, తవడబోయిన కృష్ణ, మోరపాక నాగయ్య ఇటీవల రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వినతిపై స్పందించిన మంత్రి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి కాకరవాయి గ్రామానికి భూ సర్వే బృందాన్ని పంపించారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వ్యవసాయ భూములపై సమగ్ర సర్వే చేపట్టనున్నారు. (యూనిక్ ఐడి నెంబర్ తో కూడిన భూదారును ఇవ్వనున్నారు )గ్రామ కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామ సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించి భూ సర్వే బృందాన్ని పంపించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికీ, రామ సహాయం నరేష్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ భూ సర్వే ద్వారా గ్రామంలోని దళితులకు, గిరిజనులకు పెద్ద ఎత్తున ఉపయోగం చేకూరుతుందని, వారి భూమి హక్కులు స్పష్టంగా నమోదై న్యాయం జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామ ప్రజలందరూ భూ సర్వే బృందానికి సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రారంభం

- **25వ తేదీన నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం సభకు తరలి రండి: తెలంగాణ జాగృతి రాష్ట్ర సెక్రెటరీ కిషన్ నాయక్**





**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ఇన్చార్జి పగిడిపల్లి వినోద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ జాగృతి రాష్ట్ర సెక్రెటరీ కిషన్ నాయక్, జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ హాజరైనారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరుల ఆశయ సాధన కోసం సంపూర్ణ తెలంగాణ వికాసం కోసం కొత్త రాజకీయ శక్తిగా వస్తున్నాం రండి కదలిరండి సర్వోదయ తెలంగాణ కై కలసి నడుద్దాం అని పిలుపునిస్తూతెలంగాణ జాగృత్తి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఏప్రిల్ 25వ తేదీన నూతన రాజకీయ పార్టీ ఆవిర్భవిస్తున్న శుభసందర్భంగా మధిర నియోజకవర్గ ప్రజానికానికి అందరికీ పేరు పేరునా సాధరంగా ఆహ్వానము పలుకుతూ ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో జాగృతి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు,సానుభూతిపరులు,అభిమానులు పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూరపాటి సురేష్, పట్టణ నాయకులు పల్లా రఘు, దుంపల మనోహర్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండలానికి శాశ్విత సాగునీటి పరిష్కారం

- **ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలం పరిధిలో ములుగుమాడు గ్రామంలో కట్టలేరు ఆనకట్ట, కాలువల మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, పెద్ద ఎత్తున రోడ్లు మరియు రైల్వే లైన్ల నిర్మాణంతో మధిర నియోజకవర్గం దేశం మొత్తంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. గతంలో ఎర్రుపాలెం మండలానికి రవాణా సౌకర్యాలు సరిగా లేక లారీలు కూడా రావడానికి ఇబ్బందులు ఉండేవని, ఇప్పుడు రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి పరిస్థితిని మార్చామనిచెప్పారు. వైరా బోనకల్ లుమధిర ఎర్రుపాలెం మార్గాలతో పాటు ఖమ్మం నుంచి బోనకల్లు మీదుగా ఎర్రుపాలెం వరకు నాలుగు లైన్ల రహదారులు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.పక్కనే ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతం నుంచి పాలు మరియు ఇతర అవసరాల సరఫరా పెరుగుతుందని, దానికి అనుగుణంగా గ్రీన్ ఫీల్డ్ హైవేలు మరియు ప్రత్యేక రైల్వే ట్రాక్ అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.కట్టలేరు ఆనకట్ట మరియు కాలువల పనులను నాణ్యతతో, నిర్దిష్ట కాలపట్టిక ప్రకారం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పనుల పురోగతిపై స్పష్టమైన క్యాలెండర్ రూపొందించి జిల్లా కలెక్టర్‌కు, తనకు పంపాలని సూచించారు.రైతుల సంక్షేమంపై దృష్టి సారించిన ప్రభుత్వం, ఇందిరమ్మ ప్రమాద బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. ఇంటి పెద్దకు అనుకోని ప్రమాదం జరిగితే రూ.5 లక్షల బీమా అందజేస్తామని చెప్పారు.కట్టలేరు ప్రాజెక్ట్‌కు గతంలో తగినంత ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో కాలువలు పూడికతో నిండిపోయి, నీరు పొలాలకు చేరని పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రస్తుతం రెండో దశలో రూ.36 కోట్లతో కుడి, ఎడమ కాలువల పూడికతీత మరియు లైనింగ్ పనులు చేపడుతున్నామని, 14.49 కి.మీ కుడి కాలువ, 3.84 కి.మీ ఎడమ కాలువ మరమ్మత్తులు జరుగుతాయని వివరించారు. ఎర్రుపాలెం మండలానికి శాశ్వత సాగునీటి పరిష్కారంగా వైరా నది వద్ద వంగమూడి సమీపంలో ఆనకట్ట నిర్మించి, అక్కడి నుంచి నీటిని ఎత్తిపోతల ద్వారా మండలమంతా సాగునీరు అందించే ప్రణాళికను అమలు చేస్తున్నామని తెలిపారు. కట్టలేరు, వైరా, మున్నేరు నదులపై చేపడుతున్న ఈ చర్యలు రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తాయని చెప్పారు.వ్యవసాయం, పరిశ్రమలు మరియు విద్యాభివృద్ధి కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు రెమిడీ చర్ల వద్ద ఆగ్రో ఆధారిత చిన్న, మధ్య తరహా పరిశ్రమల పార్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాల అమలును పర్యవేక్షిస్తూ విద్యార్థులను ప్రోత్సహించాలని సర్పంచులకు సూచించారు.

## సమ్మక్క సారలమ్మ గంగమ్మ తల్లి గద్దెల ఏర్పాటు

- **ప్రత్యేక పూజలు చేసిన స్థానిక సర్పంచ్ మేదరి టోనీ, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు.**



**కారేపల్లి, ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి:** సింగరేణి గ్రామ పంచాయతీలోనీ మెగా నర్సరీ ఆవరణంలో ఏర్పాటుచేసిన సమ్మక్క సారలమ్మ, గంగమ్మ తల్లి గద్దెలను సర్పంచ్ మేదర టోని, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు గురువారం సందర్శించి దీపారాధన చేసి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు నాటి, గ్రామం దిన దిన అభివృద్ధి చెందాలని, గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మెగా నర్సరీ నీ సుందరంగా తీర్చిదిద్దుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ, సుజాత, శారద, గురమ్మా, రత్నకుమారి, శంకర్, బద్దె వీరభద్రం, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ముదిగొండ ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి )**మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామంలో రామారావు –లక్ష్మి కుమారుని వివాహ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,హస్త కళాల చైర్మన్ నాయుడు సత్యనారాయణ,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గోన్నారు.

## సీతారామ నీళ్లు సింగరేణికి ఇవ్వాలి



**కారేపల్లి, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి:** పాలకుల నిర్లక్ష్యతోనే ఏజన్సీ ప్రాంతాలలో సాగునీటి ఎద్దటి వచ్చిందని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం సింగరేణి మండలం చీమలపాడులో సీతారామ ప్రాజెక్టు నిర్వాసితులతో సదస్సు రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు అధ్యక్షతన జరిగింది. ఈసదస్సులో బొంతు రాంబాబు మాట్లాడుతూ సింగరేణి, కామేపల్లి మండలాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై ఏ ప్రాజెక్టు నుండి ఈ ప్రాంత రైతులకు చుక్కనీరు అందటం లేదన్నారు. ఏజన్సీ ప్రాంతాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వివక్షతకు గురి కాగా, తెలంగాణ పాలకులు సైతం వివక్షత చూపుతున్నారని విమర్శించారు. జిల్లాలో కీలకమైన పదవుల్లో ఉన్న ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు పక్షపాతంతో తమ నియోజకవర్గాల అభివఅద్ధికే తప్ప గిరిజన ప్రాంతాలపై దుష్టిపెట్టటం లేదన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ సీతారామ కాలువల కింద భూమి కోల్పోతున్న నిర్వాసిత రైతులకు 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయని కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మధ్య దళారీలు గిరిజన, గిరిజనేతర పేదలను మోసగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉందని, ఉద్యోగాలు చేస్తున్నారని, ఏజెన్సీ ప్రాంతమని కారణాలతో పరిహారంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన రైతుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని, రైతులు రాజకీయాలకు అతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో సిఐటియు మండల కన్వీనర్ కే.నరేంద్ర, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, సీపీఐ (ఎం) శాఖ కార్యదర్శి సూరబాక సర్వయ్య, రైతు సంఘం నాయకులు రాస బంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య, ఎర్రిపోతు భద్రయ్య, శేరు వెంకటేశ్వర్లు, రాములు, ఎస్కే చిన సైదులు, రైతులు శేరు వెంకటేశ్వర్లు, ఉమా, సైదులు, పాటి రంగయ్య, వీరన్న, గోకినపల్లి భారత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.